లోక నాడి పట్టేశాడు..

మొదటి పేజీ తరువాయి

చిరునవ్వుతో ముందుకు సాగుతున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో వచ్చిన జనంతో పెనుకొండ నియోజకవర్గంలో పోటీపడ్డారు. గోరంట్ల పట్టణంలో జరిగిన పాదయాత్రకు జనం పోటెత్తారు. కదిరి, పుట్టపర్తి తో పోలిస్తే పెను కొండలో మరింత ఆదరణ పెరిగింది. నాయకులు పోటాపోటీగా జన సమీకరణ చేస్తుండగా కొందరు స్వచ్ఛందంగా వచ్చి తమ సమస్యలను వివరిస్తున్నారు. మరికొందరు దగ్గరకు వెళ్లి తమ బాధలను వివరించాలని పాదయాత్ర సంద ర్భంగా చేస్తున్న ప్రయత్నం ఫలించడం లేదు. విపరీతంగా తరలివస్తున్న జనం వల్ల తోపులాట అధికమై దగ్గరికి పోలేని పరిస్థితి ఏర్పడింది. వివిధ సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వారి సమస్యలను ప్రస్తావిస్తూ ప్రత్యేకంగా సమావేశాలు పెట్టడం పాదయాత్రలో లోకేష్ మంచి ఫీడ్బ్యాక్ అందుతుంది. తమ ప్రభుత్వం వస్తే వెనుకబడిన వర్గాలకు, ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదు కుంటామని భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు.

మహిళలకు ప్రత్యేక అవకాశం

లోకేష్ పాదయాత్రలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పాదయాత్రలో విపరీతంగా తోపులాట ఉన్నప్పటికీ, దూరంగా నిల్చుకున్న వారి వద్దకు నేరుగా వెళ్లిపోయి కష్టనష్టాల గురించి ఆరాధి స్తున్నారు. రాబిన్ శర్మ టీం ప్రత్యేక డిజైన్ చేసిన ప్పటికీ కొన్ని సందర్భాల్లో నేరుగా ప్రజల్లో మమే కం అయిపోయి వారితో అనేక విషయాలను అడిగి తెలుసుకుంటున్నారు. రాయలసీమ మాం డలికం పై పట్టు సాధించారు. కొన్ని పదాలను పలకడంలో స్పష్టత వచ్చింది. ఉమ్మడి అనం తపురం జిల్లాలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో కియా లాంటి పరిశ్రమలు రావడం, వాటి ప్రతిఫలాలను ప్రసు తం ప్రజలు పొందుతున్నారు. స్థానిక వైసీపీ నేతల వైఖరిని ఎండగడుతూ యాత్రలో టిడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు.

తీవ్ర భుజం నొప్పి ఉన్నా...

లోకేష్ తీవ్ర భుజం నొప్పితో బాధపడుతున్నారు. ఒకానొక సందర్భంలో నొప్పి తిరగబెట్టడంతో యాత్రకు బ్రేక్ వేయాలని ఆలోచించారు. జనం నుంచి వస్తున్న స్పందన చూసి నొప్పి భరిస్తూనే యాత్ర కొనసాగిస్తున్నారు. ఫిజియోథెరపీ వైద్యం చేసుకుంటూనే యాత్రలో పాల్గొంటున్నారు. చెయ్యి పైకి ఎత్తలేని పరిస్థితి ఉన్న జన స్పందన చూసి నొప్పినీ లెక్కచేయకుండా ముందుకు సాగుతున్నారని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. పాదయాత్రలో వస్తున్న జనం లోకేష్ వద్దకు వెళ్లి కరచాలనం చేసేందుకు పోటీపడుతూ ఆఖరికి ఆయన మీద పడిపోతున్నారు. ప్రజాస్పందన వల్ల నొప్పులన్నీ మాయమైపో తున్నాయని పార్టీ నేత ఒకరు అన్నారు.

యాత్రలో జెసి సోదరులు

పాదయాత్రలో బుధవారం పెనుకొండ వద్ద జేసీ సోదరులు లోకేష్ ను కలిశారు. మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి విడివిడిగా కలిసి యాత్ర జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి లోకేష్కు శాలువా కప్పి సన్మానించారు. ప్రత్యేకంగా తయారు చేసిన శాలువా బహూకరించారు. పాదయాత్రలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రోజురోజుకు పెరుగుతున్న జోరు చూసి వివిధ ప్రాంతాలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.

అప్పేచెర్ల ఫ్యాక్షన్ హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

అనంతపురం క్రైమ్‌మార్చి 29 (ప్రభన్యూస్) అనంతపురం జిల్లా పెద్దవడగూరు మండలం అప్పెచెర్ల ఫ్యాక్షన్ హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు... ఇంకో ఇద్దరికి 6 నెలల జైలు శిక్ష మరియు ఈ నలుగురితో పాటు మరో ఇద్దరికి చెరో రూ. వెయ్యి జరిమానా విధిస్తూ గుత్తి 6 వ అదనపు జిల్లా జడ్జి శ్రీ కబర్ధి గారు తీర్పు వెలువరించారు. వివరాలు.... ఈ కేసులో ఆ2) గురుప్రసాద్ ఆ4) గుర్రం శ్రీనివాసు లుకు జీవితఖైదు, చెరో రూ.వెయ్యి జరిమానా విధించారు. అంతేకాకుండా... ఆ6) గుర్రం సుధాకర్ ఆ9) గుర్రం శేషాచలపతిలకు 6 నెలల జైలు శిక్ష మరియు వీరితో పాటు మరో ఇద్దరికి రూ. వెయ్యి జరిమానా విధించారు. ఈ కేసులోని ఆ1 వెంకటేష్ నాయుడుపై విచారణ జరగాల్సి ఉంది. మిగితా 8 మంది నిందితులపై కేసు కొట్టేశారు. ఈ కేసు అప్పటి పామిడి రూరల్ సి.ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించి పై విధంగా శిక్షలు మరియు జరిమానా విధించారు. ఈ కేసు దర్యాప్తు అధికారులను, ఏపిపి సుధీర్ రెడ్డి, పెద్దవడగూరు కోర్టు కానిస్టేబుల్ మారుతీలను మరియు ఈ కేసులో నిందితులను మరియు సాక్ష్యులను ప్రాపర్ గా కోర్టు ముందు హాజరు పరిచి తీర్పు వెలువడేందుకు కృషి చేసిన తాడిపత్రి డీఎస్పీ చైతన్య, పెద్దవడగూరు ఎస్సై రాజశేఖర్ రెడ్డిలను జిల్లా ఎస్పీ అభినందించారు.

ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు : ఎస్పీ

అనంతపురం క్రైమ్ మార్చి 29 (ప్రభాన్యూస్): శ్రీరామ నవమి పండుగ ప్రతి ఇంట సంతోషకరంగా సాగాలని జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప ప్రజలకు శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం పరిపూర్ణ మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనమని... కరుణ, దయ, నీతి, చిత్తశుద్ధి, ప్రేమ, ధర్మం, సత్యం ఆచరించి మార్గద ర్శకంగా నిలిచిన ఆ మహనీయుని జన్మదినం, కళ్యాణం, పట్టాభిషేకం జరిగిన రోజైన చైత్ర శుద్ధ నవమి దినాన జరుపుకునే శ్రీరామ నవమి పండుగ ప్రతి ఇంటా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

CHANGE OF NAME

I, ANURADHA BATTINI (Old name) Resident of H.No. 4-26-1, Gooty Road, Near Govt. High School, Chukalur, Tadipatri, Ananthapuramu, Andhra Pradesh-515415. India, Hence I have Changed My Name to **CHILIKALA ANURADHA** (New Name) **W/o. SAI YASWANTH REDDY BATTINI.** Hereafter My Name is Known As **CHILIKALA ANURADHA** (New Name) **W/o. SAI YASWANTH REDDY BATTINI**

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

అనంతపురం కార్పొరేషన్ మార్చ్ 29 (ప్రభ న్యూస్) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నగరం లోని చాందిని మసీదు నందు బుధవారం రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ కు నగర మేయర్ మహమ్మద్ వసీంతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మసీదు నందు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇషాక్,రహం తుల్లా, చంద్రమోహన్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అనంత, మేయర్ వసీం

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న టీడీపీ నేతలు

నిరుపేదల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ టీడీపీ

సోమందేపల్లి,మార్చి 29 (ప్రభ న్యూస్) నిరుపేదల అభ్యున్నతికోసం పుట్టిన పార్టీ టీడీపీ పార్టీ అని నారా లోకేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారా లోకేష్ బాబు యువగలం పాదయాత్రలో భాగం గా సోమందేపల్లి మండలం నల్లగొండ్రాయనపల్లి విడిది కేంద్రం వద్ద కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించి జండా ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ బాబు మాట్లాడుతూ, నిరుపేదలు, బీసీల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న సీనియర్ నాయకులను కార్యకర్తలను నారా లోకేష్ బాబు సన్మానించారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీమతి సవిత,నాయకులు సిద్ధలింగప్ప, భానుకీర్తి, చంద్ర శేఖర్, రామకృష్ణ, సంజీవరెడ్డి, సురేష్, హరికృష్ణ తూముకుంట వేంకటరాముడు, ఆనంద్, మురళి, మద్దిలేటి, హేమంత్ పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

గుంతకల్లు టౌన్, మార్చ్ 29, ప్రభ న్యూస్

శ్రీరామ నవమి సందర్భంగా ఉత్సవాలకు పట్టణంలోని రాములోరి ఆలయాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. స్థానిక బెంచి కొట్టాలలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, శ్రీ సీతా రాముల కళ్యాణం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామోత్సవం నిర్వహణకు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, శ్రీరాములు ల నేతృత్వంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి సన్నాహాలు చేశారు. అలాగే రామస్వామి వీధి లోని కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం, పురాణ పఠనం వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఇఓ తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు సన్నద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు పట్టణంలోని పలు దేవాలయాలలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 27, బికెసి సి27, జి బ్లాక్, బాంద్రా కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబాయి-400051.
శాఖ కార్యాలయం: నెం.29-4-19, కోదండరామిరెడ్డి వీధి,
రహమాన్ పార్క్, వాటర్ ట్యాంక్ ఎదుట, గవర్నర్‌పేట, విజయవాడ -520002

అనుబంధం-IV-A (రూల్ 8 (6) కు నిబంధన చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 6 (2) & 8 (6) కు నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం-కం-అమ్మకం ప్రకటన.
యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు గ్యారంటారు (లు) కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన / ఛార్జ్ చేయబడిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులు / ఆస్తిని **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (హామీగల రుణదాత / కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్)** యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయంగా / భౌతికంగా స్వాధీనం చేసుకోబడినందున 1) **మెస్సర్స్ కామధేను ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దీని డైరెక్టర్, **శ్రీమతి కె.నర్మద** నెం.5-70 (పాత నెం.5-137సి) భైరవనగర్, ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, అనంతపురం 515002 వద్ద తన నమోదిత కార్యాలయం కలిగినది. **వద్దకూడా : మెస్సర్స్ కామధేను ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దీని డైరెక్టర్, **శ్రీమతి** కె.నర్మద ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ రోడ్డు, కామధేను బిల్డింగ్ నెం.12-4-938-17, ఇండోర్‌స్టేడియం ప్రక్కన ఆదర్శనగర్, అనంతపురం 515001 మరియు గ్యారంటార్లు 2) **శ్రీమతి కొప్పుల నర్మద భర్త కె.లింగారెడ్డి** డి.నెం.12-4-298, ఓబులదేవనగర్, అనంతపురం -515001. **వద్దకూడా : శ్రీమతి కొప్పుల నర్మద భర్త కె.లింగారెడ్డి** నెం.12-4-938-17, ఇండోర్‌స్టేడియం ప్రక్కన ఆదర్శనగర్, అనంతపురం 515001 3) **కె.లింగారెడ్డి తండ్రి కె.సంజీరెడ్డి** డి.నెం.12-4-298, ఓబులదేవనగర్, అనంతపురం -515001. **వద్దకూడా : కె.లింగారెడ్డి తండ్రి కె. సంజీ రెడ్డి** నెం.12-4-938-17, ఇండోర్‌స్టేడియం ప్రక్కన ఆదర్శనగర్, అనంతపురం 515001 మరియు దీని డైరెక్టర్లు 4) **శ్రీ భూమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి బి.గోపాల్ రెడ్డి** డి.నెం.12-4-298, ఓబులదేవనగర్, అనంతపురం -515001. 5) **శ్రీ గౌరన్న ధనుంజయ తండ్రి జి.గౌరన్న** డి.నెం.18/826, నీరుగంటివీధి, ఎస్‌వి సినీమ్యాక్స్, అనంతపురం -515001 6) **శ్రీ బత్యాల లక్ష్మీనర్సింహమూర్తి తండ్రి బత్యాల రామప్ప** నెం.5-5బి, భైరవనగర్ కాలనీ, ఆర్‌టిఓ ఆఫీసు దగ్గర, అనంతపురం -515002 మరియు 7) **శ్రీ వెన్నపూసల చెన్నారెడ్డి తండ్రి వెన్నపూసల సుంకిరెడ్డి** డి.నెం.11-2-286, నాయకనగర్, అనంతపురం -515001 వారి నుండి హామీగల రుణదాతకు బాకీ ఉన్న మరియు చెల్లించవలసిన **రూ.3,68,36,867.58 (మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల అరవై ఏడు రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే)** 03 అక్టోబరు, 2022 నాటికి, తోపాటు హామీగల రుణదాతకు కాంట్రాక్చువల్ రేటుతో వడ్డీకి అదనంగా ఖర్చులు మరియు ఛార్జీలు, మొదలగు బ్యాంకు బకాయిలు రాబట్టుట కొరకు **11.05.2023**న "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును.

తెలిసిన రుణభారాలు మరియు అమ్మకం యొక్క కొన్ని నిబంధనలతో స్థిరాస్తులు / ఆస్తి యొక్క సంక్షిప్త వివరణ:-

రుణ ఖాతా నెం.	రుణగ్రహీత / సహ రుణగ్రహీత (లు) / గ్యారంటారు (లు) యొక్క పేరు	డిమాండ్ నోటీసు మొత్తం మరియు తేది	రిజర్వు ధర (ఆర్‌పి)	ఇఎండి (ఆర్‌పి యొక్క 10%) మరియు చివరి తేది	తనిఖీ తేది & సమయం	వేలం తేది & సమయం	చెల్లించవలసిన మొత్తం	ఏవేని తెలిసిన రుణభారాలు ఉంటే
112787196 & 7813CL 0100000018 (CRN 201788054)	1. మెస్సర్స్ కామధేను ఔట్‌సోర్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 2) శ్రీ కె.లింగారెడ్డి, 3)శ్రీమతి కొప్పుల నర్మద, 4) శ్రీ భూమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, 5)శ్రీ గౌరన్న ధనుంజయ, 6) శ్రీ బత్యాల లక్ష్మీనర్సింహమూర్తి, 7) శ్రీ వెన్నపూసల చెన్నారెడ్డి	రూ. 2,94,61,991.08 పైసలు (రెండు కోట్ల తొంభై నాలుగు లక్షల అరవై ఒక వేల తొమ్మిది వందల తొంభై ఒక రూపాయలు మరియు ఎనిమిది పైసలు మాత్రమే) 12.08.2021 నాటికి బకాయి	ఐటెం-1 కొరకు ఆర్‌పి మొత్తం : రూ.2,16,73,260/- (రెండు కోట్ల పదహారు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల అరవై రూపాయలు మాత్రమే) ఐటెం-2కొరకు ఆర్‌పి మొత్తం : రూ.58,76,640/- (యాభై ఎనిమిది లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల నలభై రూపాయలు మాత్రమే)	ఐటెం -1 ఇఎండి మొత్తం రూ. 21,67,326/- (ఇరవై ఒక లక్షల అరవై ఏడు వేల మూడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) ఐటెం -2 ఇఎండి మొత్తం రూ. 5,87,664/- (ఐదు లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం : 09.05.2023న సా॥4.00గం॥ల వరకు	20.04.2023 న ఉ.11.00 గం.ల నుండి మ.3.00 గం.ల వరకు	11.05.2023 న మ.03.00 గం.ల నుండి సా.4.00 గం.ల వరకు	రూ. 3,68,36,867.58 (మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల అరవై ఏడు రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) 03 అక్టోబర్ 2022 నాటికి	లేవు

స్థిరాస్తులు / ఆస్తి యొక్క వివరాలు:

తనఖా ఆస్తులు : ఐటెం నెం.1 : (సబ్‌రిజిస్ట్రార్, అనంతపురం వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.687/ 2018 క్రింద) : ఎస్.నెం.342లో ఓపెన్ ప్లాట్, 12వ వార్డు విస్తీర్ణం 966.16 చ.గ.లు, స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీ ఎదుట, ఆదర్శనగర్, అనంతపురం మున్సిపాలిటీ & జిల్లా -515001, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం వద్ద ఉన్న యావదాస్తి **శ్రీమతి కె.నర్మద** వారి స్వంతం. **సరిహద్దులు : ఉత్తరం** :రోడ్డు, **దక్షిణం** : 40' అడుగుల రోడ్డు, **తూర్పు** : అదే సర్వే నెం.లో కె.నర్మద యొక్క ప్లాట్ మరియు ఇతరుల భూమి, **పడమర** : ఇతరులకు **డాక్టర్ కె.శైలజానాథ్**చే విక్రయించబడిన ప్లాట్ ఈసరిహద్దులలో భూమి విస్తీర్ణం తూర్పు నుండి పడమరకు 93 అడుగులు లేదా 28.37 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 93.5 అడుగులు లేదా 28.52 మీటర్లు మొత్తం విస్తీర్ణం 966.16చ.గ.లు.

ఐటెం నెం-॥ : (సబ్‌రిజిస్ట్రార్, అనంతపురం వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.688/2018 క్రింద) : ఎస్.నెం.342లో ఓపెన్ ప్లాట్, 12వ వార్డు విస్తీర్ణం 266.66 చ.గ.లు, స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీ ఎదుట, ఆదర్శనగర్, అనంతపురం మున్సిపాలిటీ & జిల్లా -515001, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం వద్ద ఉన్న యావదాస్తి **శ్రీమతి కె.నర్మద** వారి స్వంతం. **సరిహద్దులు :తూర్పు** : రోడ్డు, **పడమర** : అదే సర్వే నెంబర్‌లో కె.నర్మద యొక్క ప్లాట్, **ఉత్తరం** : ఇతరుల యొక్క ప్లాట్, **దక్షిణం** : 40' అడుగుల రోడ్డు, ఈ సరిహద్దులలో భూమి విస్తీర్ణం తూర్పు నుండి పడమరకు 80 అడుగులు లేదా 24.40' మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 30 అడుగులు లేదా 9.15 మీటర్లు మొత్తం విస్తీర్ణం 266.66 చ.గ.లు.

బ్యాంకు యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** ద్వారా వారి వెబ్‌పోర్టల్ www.bankeauctions.com వద్ద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. ఎలాంటి కారణం చూపకుండా, ఏ సమయంలోనైనా ఇ-వేలం రద్దు చేయుటకు అధీకృత అధికారికి పూర్తి విచక్షణ కలదు. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొదలగునవి కలిగిన ఇ-వేలం అమ్మకం టెండరు డాక్యుమెంట్ యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు, దయచేసి www.bankeauctions.com & https://www.kotak.com/en/bank-auctions.html లో ఇవ్వబడిన లింక్‌ను చూడగలరు. మరియు **శ్రీ రామచంద్రన్ రాళ్ళబండి-9515662010 & శ్రీ నాగేంద్ర-8976898308** వారిని కూడా సంప్రదించగలరు.

తేది : 30-03-2023, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కొరకు